# శ్రీమతి కథ

రమానారాయణ్




"ఇలా చూడండి."

"ఆఁ. . . చూశాను. ఏం?"

"నా కొక ఉపకారం చేస్తావా?"

"ఛ ఛ! నీకు ఉపకారమా? అంటే చేయకుండా ఉండటమే."

"విసుక్కోరు కదూ?"

"నెవ్వర్."

"మరేమో. . ."

"ఆఁ. . ."

"నేను. . ."

"సరే, ఏదేమో నీవు భార్యవి. అంతేనా?"

"ఛ ఛ! అది కాదు."

ఎందుకో గునుస్తోంది ఆఖరికి చీర లాంటి దేదైనా తీసిందా పదిసి! మనసులో ఆ ఊహ కలగడంతో బుర్ర వేడెక్కి మేధ బుసకొట్టింది!

"అదేమిటో ఏడవరాదూ సహ్యంగా గంటలతరబడి ఆ గునుపేమిటి" భార్య ముఖంలో కాస్త బాధ కనబడి చెప్పాలనే ఉద్దేశ్యం మాయమవలేదు నా గుండె వేగం తగ్గినా మస్తిష్కం వేడిగానే ఉంది.

"నే నేమో ఒక కథ వ్రాద్దామను కుంటున్నా!" ఆలస్యం అమృతం విషం అన్నట్టు గబగబా చెప్పింది.

ఒక విధంగా గుండె తేలికైంది. కాని, మరో వ్యథ పట్టుకుంది. పప్పు తెన్నో, పాల్లు తెన్నో తెలియని శ్రీమతికి రచయిత్రి కావాలనే వాంఛ ఉండడం—ఛ్ఛ! ఎంత అపచారం! సాహిత్యాన్ని శపిస్తుందేమో నన్న శంక నన్ను బాధించక పోలేదు.

"నీ కెందుకో ఇప్పట్నుంచీ పాడు బుద్ధులు పుడుతున్నాయి."

"ప్రారంభించారే మీ!"

"సరే,నీ వొక కథ వ్రాయబోతున్నావు. వెరీ గ్లాడ్. ఉపకారమన్నావు. అదేం చెయ్యగలనో సెలవిస్తే వెంటనే ప్రారంభిస్తా."

"వ్రాసిందాన్ని చదివి బాగుందా, లేదా చెప్పాలి. అంతే."

"ఛ. . : బోడి బాగోగులతో నీ కేం సంబంధం? అవ్వ. . అంటే నేను బాగా లేదంటే మానేస్తావా?"

శ్రీమతి కళ్ళెర్రనయ్యాయి. "ఛస్తే మానెయ్యను."

"విష్ యు గుడ్ లక్."


"అంటే, దిద్దరన్న మాట."

ఓ పోజు కొట్టి, "సరేలే. కాని, నా ఫీజు మాటేమిటి?" అన్నాను.

"అబ్బ! ప్రియమైన పతిగారికి ఫీజివ్వాలా!"

"వద్దులే. నేనే తీసుకుంటా."

శ్రీమతి సిగ్గుతో.




పతితల అదృష్టమో లేక తెలుగు సాహిత్య పతనకాలమో తెలియదు కాని నా భార్య సాహిత్యసేవ ప్రారంభించింది. వద్దు మొర్రో అన్నా వినే ఘటం కాదు. అందుకని నిస్సహాయంగా నిట్టూర్చి, ఊరుకున్నా.

బీరువాలోని పాత పుస్తకాలూ, మూల మూలల్లోని చెత్త లాంటి పుస్తకాలన్నీ కలిపిబెట్టి ఇల్లంతా గందరగోళం చేసి సిద్ధపడవే పడింది సాహిత్యసేవాభిలాషియైన నా ముద్దుల భార్య. సాహిత్యామతల్లికి క్షమార్పణ చెప్పటం తప్పించి మరేం చెయ్యలేని అర్భకుణ్ణయ్యాను.

* * *

'సాహిత్యాభిమానమూ ఒక లాంటి ఉన్మాదమే! రచనలు చెయ్యటమనే పిచ్చి పట్టడం ఆలస్యం కావచ్చు కాని, పట్టిందా వదిలించుకోవటం మాత్రం అలవికాని పని. వ్యసనం లాంటిదది. నాకు ముందెప్పుడో—అంటే సరిగ్గా మీసాలు రాక పూర్వం ఉండిందీ తిక్క. అంటు జాడ్యంలా, ఈవిడ కంటుకుందేం చెప్మా?' నా బుర్రలోని అనేకమైన ఆలోచనలతోబాటు ఈ వ్యధ ఒకటి పీడించసాగింది.

మా ఆవిడ దినచర్యల్లో అశ్రద్ధ చూపసాగింది. అన్న పానాదులను చులకన చేసింది. ముఖ్యంగా ఎంతో చక్కగా ముద్దొచ్చేలా పేజీలు పెట్టుకుని, రాజీ పడ్డ తరవాత స్వర్గం చూపే శ్రీమతి చదివిందే చదివింది; వ్రాసిందే వ్రాసింది; చింపింది మళ్ళీ వ్రాసింది. శ్రమ కోర్చుకోలేక ఏడ్చింది కాని, మానలేదు. చూసి చూసి నా గుండె బేజారై పోయింది. అయ్యో. . . ప్చ్! అనిపించింది. వద్దనాలనిపించింది. నచ్చచెప్పాలనిపించింది. కాని, మహమ్మారి వినదు . . . వినదు. వినదుగాక వినదు.

చివరికి ఒకరోజు ఆంజనేయ దండకం చదువుకుని వంట చేస్తున్న మతిలేని శ్రీమతి దగ్గరికెళ్ళి చేరువగా పీట వేసుకుని కూర్చుని, "వంటయిందా?" అన్నాను.

"ఎలా అవుతుంది? ఇందాకా ఆ మూడు పేజీలు పూర్తి చేద్దామని గంటాలు పడ్డా. అటు అదీ కాలేదు, ఇటు వంటా అయి చావలేదు." ఆవిడ ముఖంలో బాధ, విసుగు, కోపం సమ్మిశ్రంగా కనుపించాయి.

"అవును. ఇంత శ్రమపడి ... పాపం . . !" స్వరం హేళనమెందుకో నాది.

"ఊఁ . . . పాపం! అదేమిటో పూరించండి."

"అదెందుకే అలా విరుచుకు పడతావు . . . నే నేమన్నానని?"

"అనలేదు. అనబోతారు."

"ఏమని? నీ అవస్థ నే చూడలేను. ఆ కథ వ్రాసే ఉద్దేశ్యంతో నీ పెండి పోతున్నావు. మానేస్తే నన్నేమిటంతకీ అనాలనుకున్నా. అందులో తప్పేముంటో? నీ వలా బాధ పడుతూంటే ఎలా చూడగలనే!"

"ఛస్! కపట నాటకాలూ, మీరూ. కథ వ్రాస్తే నాకు పేరొస్తుందేమోనని పొట్ట మంట. ఓర్వలేనితనం. దాన్ని కప్పిపుచ్చడానికి ఎన్ని మాయమాటలు చెబుతారు! నేను చిక్కి శల్యమైనా చింత లేదు. వ్రాసే తీరతా ఆ కథేదో... మా నాన్న ఇచ్చిన కలంతో, నా మొగుడు తెచ్చిన సిరాతో, నా బుర్రలోని ఆలోచనల్ని, నా మనసులోని భావాల్ని వ్రాత రూపంగా వ్రాసుకుంటే మీ కెందుకంత జెలసీ? తమకే కావాలి గొప్పలన్నీ. ఛీ ఛీ! ఏం మనుషులు, బాబూ!" ఆమె చూపుల్లోని కోపాన్ని, అసహ్యాన్ని భరించలేక పోయాను.

శాంతింప చెయ్యాలనే ఉద్దేశ్యంతో, "అది కాదే" అని మరేదో అనబోయాను.

"గమ్మునుంటారా?"

"ఏ వ్యర్థం చేసుకోకుండా. . ." నసిగాను.

"అర్థమూ లేదు, తాత్పర్యమూ లేదు. వ్రాస్తాను, వ్రాసి తీరతాను."

నా బుర్ర స్తంభించిపోయింది. నిస్పృహ ఆవరించింది. ప్చ్! దేవుడు నిర్దయుడనిపించింది. నీరసంగా లేచి వెళ్ళాను. గుమ్మం దాటబోతూ వెను తిరిగి చూశాను. నన్ను గమనించిన శ్రీమతి పాత్రేదో దభేల్ మనిపించింది.

* * *

మంచం మీద కూర్చుని తాపీగా సిగరెట్టు పీలుస్తూ, ఆ పొగల్లో ఏవో ఊహించుకుంటున్నాను.

"భోజనానికి రావచ్చు!" ఖంగుమంది కంఠం.

లేచి వెళ్ళాను. పీటమీద కుప్పలా కూర్చున్నాను. రెండు నిమిషాల తరవాత ఆమె ముఖం చూశాను. ధుమధుమ లాడుతూనే ఉంది. చచ్చే నవ్వుగా ఉంది లోలోపల. బహిర్గతం చేసే ధైర్యం మాత్రం లేదు. ధైర్యం చేసి నవ్వానో, ఆత్మాభిమాని కోపగృహ ప్రవేశం చేసి నన్ను భోజనానికి హోటలువాళ్ళ కప్పగిస్తుంది.

వడ్డన వేయబోతూ నా వంక చూసింది. కలపబోతున్న కళ్ళను మార్చేశాను.

"మీలా వ్రాయలేననే కదూ మీ హాస్యం?"

"అహా... ఛ... ఛ్ఛే, అలా కాదు."

"మీ తాతలా వ్రాయగలను."

"అఫ్ కోర్స్. . . తాతలా వ్రాయగలవు. . . నాలా మాత్రం కాదు." శ్రీమతి ఉడుకుమోతుతనం ఓ మాదిరిగా కాలక్షేపంగా ఉంది నాకు.

"చూస్తారుగా? ఛాలెంజి!"

"రైటో. గాడ్ బ్లెస్ యూ."

* * *

మా మధ్య ప్రళయం అంత జోరుగా ఉన్నా, ప్రణయాల ఉరవడి మాత్రం తగ్గలేదు. ఆమె సాహిత్య సేవ అకుంఠిత దీక్షతో సాగిస్తూంది. వ్యాకరణ దోషాలు, ఎమ్. ఎ. చదువుకున్న నాకే తెలియని అచ్చులు, హల్లులు—అన్నిటితోబాటు అర్థంలేని సంభాషణలతో అడ్డులేని ప్రవాహంలా సాగిపోతూంది. ఆ విషయాన్ని కదిపానో, మరింత కవిత్వం కలగా పులగంగా కెలికి పారేయగలదని నోరు మూసుకుని ఊరుకున్నాను.

మా శ్రీమతి ఆధునిక గద్య సాహిత్యాన్ని సృష్టిస్తూందన్న గర్వపడడం అలవాటు చేసుకున్నాను. వ్రాయటం, కొట్టివేయటం, చింపటం లాంటివి తరుచూ జరుగుతున్నా నేను చూసీ చూడనట్టు మసులుతున్నాను. ఇంట్లో అసహ్యంగా ఉన్నా ఆ సాహిత్యాన్ని నా ముందు పరిచి చదువు



సంతృప్తి

ఫోటో - ఆర్. సుధాకరరెడ్డి (ఖమ్మం)

వాడి రెండు చేతులు పెట్టి 'హార్'కి పెడ్తుంటుంది.

ఆమె రచనలు అంటే అవి మాస్టర్‌పీస్ ట్రెయినింగ్ పెళ్ళి ప్పుడు పెట్టిన ముగ్గుల మాదిరి 'మాడర్న్ ఆర్ట్' సృష్టికి వచ్చేది. చాలా బాగుంది అందామంటే ఆత్మ తనను వంచించవద్దని దండిస్తుంది. ఏదేమైనా విమర్శించినా వంట ఇలు గొప్ప ఒరిగిపోయేదేమీ లేదా?

పోనీ ఏ బెడదా లేకుండా 'నే నెందుకు విగాలాలి చెప్పు? నీకు రచనలు చెయ్య టం చేతనవును కానీ' అంటే—"ఏ మృతేం ఉడకవు. నీలా వ్రాయగలనా, నేను తెల్సుకోవాలి" అంటుంది. ఆత్మ ఘోషపెడ్తుంది. ప్చ్! నా రెన్నో కథలకి బహుమతులు వచ్చాయి. నాకు పోటు వ్యాపారం దీనిది. ఈవిడ రచనలు నే చూడలేను, చూడలేను. అదే ఖచ్చితంగా చెప్పాలని దృఢపరుచుకుని, లేని ధైర్యం కూడగట్టుకుని—"నీ వ్రాతలు నే చూడలే నమ్మా. . . నా వల్లకాని పనుల్లో నీ రచనలు చూట్టమూ ఒకటి" అన్నాను హృదయవిదారకంగా.

"అంటే?" శ్రీమతికి ఏడుపో, కోపమో, ఆవేశమో ఏదో తెలియని ఒకలాంటి విచిత్రావస్థ ఏర్పడింది నాకు.

"నీకాకె నేమిటి సరస్వతమ్మ కొడుకు! అలా ఏం అనుకోవద్దు. నేను ఆమె కోడల్ని. కొడుకుని పట్టుకుని గిరగిరా తిప్పి పారేయగలను. ఆ. . ." అవిడ మూతి గ్రోసెడు మూర్లు తిప్పింది.

"ఏ వెన్ని మూర్లు మూతి తిప్పినా భయం లేదు కాని, నీవు మాత్రం ఏం వ్రాయసిద్ధిక" అని పరుగెత్తాను బయటికి.

* * *

పొన్ని రోజు రెండుకో గమ్మునుండి పోయింది నా గారాల శ్రీమతి. నా వ్యంగ్యోపన్యాసం పని చేసిందో లేక దీనాలిదీనమైన అభ్యర్థనల ఫలితమో—మా ఆవిడ సాహిత్య సేవ మానేసి పుణ్యం కట్టుకుంది. నేను నిర్భయంగా నిద్పుర పోతున్నాను.

ఓ పదిహేను రోజుల అనంతరం సాయంకాలపు నీరెండలో లాన్‌లో కూర్చుని తాపీగా సిగరెట్టు పీలుస్తూ పేపరు చదువుకుంటున్న నా దగ్గరికి సుడిగాలిలా వచ్చింది. చేతిలో ఓ కట్ట పేపర్లు. నా గుండె గుభేల్ మంది. 'అదేమిటే?' అని అడగడానికి ధైర్యం చాల్లేదు. నా ధైర్య దైర్యాలతో నిమిత్తం లేని శ్రీమతి—"పేపరు తరవాత చదవచ్చు. ఇదీ కాస్త చూసిప్పుండి" అని నిర్విచారంగా అంది, నెత్తుటి చుక్కలేని నా ముఖం గమనించికూడా. ప్చ్! పాడు విధి ఎదురు తిరిగింది.

"ఎప్పుడు వ్రాశావే?" ఆశ్చర్యం కంటే విసుగే ఉంది నా కంఠంలో.

"రాత్రి ఒంటి గంటనుండి నాలుగు గంటల దాకా రాసేశా!" గర్వంగా అంది.

నా గుండె ఆగిపోతుం దనుకున్నాను. నే ననుకున్నది, ఆశించింది ఏదైంది కనుక ఇదవుతుంది! ఆగిపోలేదు కాని, ఏక్సైటేషన్ ఎక్కువైంది.

"నీ స్నేహితులు, అప్పలు, అన్నా తమ్ముళ్ళు ఇంతమంది ఉండగా నేనే దిద్దాల్సాలి?" రాగం తీశాను.

ఆమెకి ఉక్రోషం ముంచేసింది. "ఎందుకు దిద్దిస్తారూ? నిక్షేపంగా దిద్దిస్తారు. బోడి నాకే భలే మేధ ఉంది అని మిడిసి పడరాదు ఎవరే కాని. సంతోషంగా దిద్ది, పొస్టు బిళ్ళలు జతపరిచి పంపేస్తారుకూడా."

"థాంక్ గాడ్. . . మరి వారి కిచ్చేసెయ్. . . ఆ. ఏమంటావ్?"

రెండు రోజుల అనంతరం ఆఫీసు నుండి అలిసి ఇంటి కొచ్చేటప్పటికి శ్రీమతి నీరసంగా పడుకుని ఉంది సోఫామీద. ఎంత పనైనా సునాయాసంగా చేసి గిల్లికజ్జాలతో మురిపించే ఇల్లాలు రెండు కిలా పడుకుందోనని ఒక క్షణం గాభరా పడ్డాను.

ఆందోళన అణుచుకోలేక, "ఎందు కోయ్ అలా ఉన్నావ్?" అన్నాను.

మానసికంగా గాయపడ్డ మనిషికి ఆత్మీయమైన వారి సాంత్వనతో దుఃఖం పొంగు కొచ్చి హృదయం తేలికవుతుంది.

అచ్చం అట్లాగే నా ముద్దుల శ్రీమతి నీరసంగా ఉన్న ముఖం సాంతం మ్లానమై పోయి, కళ్ళు నిండుకున్నాయి. గంగా యమునల ఉరుకులతో ముఖం కాస్త ప్రక్షాళితమైంది. నా హృదయం ఆర్ద్రమైంది కాని, జావలా కారిపోలేదు.

"మరేమోనండి నా కథ లేదూ. . ."

"నీ కథ. . . అంటే నీవు వ్రాసిన కథ. ఆఁ ఆఁ ఏమైందేమిటి?" లేనిఆదుర్దా ప్రకటించా. కాని, లోలోన ఆ కథ మీద సర ఎడ్డి సాంతం దర్శిపోయి ఉంటుంది: లేక పొయ్యి ముందు కూర్చుని వంట చేస్తున్నప్పుడు దేనికైనా కాలిపోయిందేమో; లేక స్నేహితుల సంతాన మెవరైనా చింపి పోగు పెట్టారేమో? ఏది ఏమైనా ఆ కథ ఇక లేదు అని నా హృదయం తేలికైంది. హాయిగా ఊపిరి పీలుస్తున్న సమయంలో. "సుజాత కిచ్చానండీ. ' నా పెళ్లి కాదీ లిపి చూడను. నీ మొగుడి కివ్వరాదూ? ఇంత మంచి రచయితను ఇంట్లో ఉంచుకుని మా చేతి కిస్తావేంటి మరీ విడ్డూరం' అందండి."

"పోనీ, నిర్మల కివ్వాల్సింది."

"దానికీ ఇచ్చా. 'సహజంగా లేనట్టుందే' అనేసిందండి."

"మొత్తంమీద మంగళహారతి అయిందన్నమాట!" కూల్‌గా బూటు విప్పుకుంటూ అన్నాను. శ్రీమతి దుఃఖం పట్టాపంచలై పోయింది. "వెయ్యిన్నూరు కోటి మంగళహారతులైనా సరే—నేను వ్రాసి పంపుతాను. పంపి తీరతాను. బోడి కథ ఎవ్వరాయలేరూ?"

"బోడికథ వ్రాయగలవులే!"

"చూస్తారుగా?"

"ష్యూర్—విష్ యూ ది బెస్ట్ ఆఫ్ లక్!"

"థ్యాంక్యూ, మై స్వీట్ హార్ట్ ..." నా రెండు చేతుల మధ్య శ్రీమతిని చూసి శ్రీ ఆనంద మేసిఖది. మూడు రోజులైంది అవిడ గాలి సోకి.

తెల్లకాగితాలు, సిరాబుడ్లీలు, బంగారం లాంటి శృంగార ఘట్టాలు ఎన్నో వృథా అయ్యాయి. కాని, శ్రీమతి రచన పూర్తి కాలేదు. అవుతుందనే నమ్మకమూ లేదు. కాదనే ధైర్యమూ లేదు. ప్రోత్సహిస్తే ఇద్దరికీ మానసికంగా, దైహికంగా శాంతి, సుఖమూ. ఈ సత్యం కనుక్కున్న నేను ఆమెను ప్రోత్సహించేందుకే సిద్ధపడ్డాను. ఇలా ఉండగా మా ఆవిడకే పాపం పుట్టింటికెళ్ళాల్సిన అవసరం ఏర్పడింది. నాకు భలే జాలేసింది. "అయ్యో, పాపం, కథ!" దాన్నే పైకి వ్యక్తంచేశాను. "కథకేమండీ? వ్రాస్తాను. మా అమ్మగారింట్లో బోలెడంత తీరిక. పుట్టింట్లో ఇక నాతో ఒక్క పూచికపుల్ల ఎత్తనియ్యరు. కథారచనకు వలసిన సామగ్రంతా నా తోటే తీసుకెళతాను."

"వెరీ గుడ్. చాలా శ్రమతో కూడిన పని. దీన్నైనా మీ అమ్మ చేయించాలి కదా?"

"అందుకేం భయం లేదు. నిండు చూలాలి కోరిక తీర్చకపోతే ప్రసవమే కాదట. అందుకైనా గమ్మునుంటారు."

* * *

శ్రీమతి పుట్టింటి కెళ్ళిపోయింది. ఇంట్లో ఒక్కణ్ణే. విసుగు.

ఆమె జాబుకై ఎదురు చూడటం దినచర్యల్లో ఒకటైంది. నెల కావస్తోంది–మామగారి కుశల వార్తల జాబు తప్పితే భార్యనుండి జాబు లేదు. నేనే వ్రాయాలి. మనసు కెందుకో ఒకలా ఉంది.

నెలా పూర్తయింది. . . నా పేరిట పెద్ద కవ రొక టిచ్చి పోయాడు పోస్టుమన్. కథే అయి ఉంటుందా? దీని సైజు చూస్తే ప్రబంధంలా ఉంది. గుండె దడదడలు ఎక్కువయ్యాయి. విప్పటానికి భయమేసింది. సమయమూ లేదు. బీరువాలో పడేసి ఆఫీసుకి పరుగెత్తాను.

ఆఫీసులో పని చేస్తుండినా గుండెల అరల్లో ఏదో లాంటి దవ దవ.

కథ దిద్ది పంపాలి. అదో శిక్ష. ఇంతకీ ఆఫీసు ఇన్‌స్పెక్షన్. సమయమే చాలటం లేదు. దిద్ది పంపకపోతే శ్రీమతికి కోపం. నిండు చూలాలు. ఉద్రేకపడితే తొందరే. మనసేమిటో దిగులు పడ్డది.

నా ముఖం చూసి రంగా "అదేమిటి, ఒంట్లో బాగా లేదేమిటి?" అన్నాడు.

"అబ్బే, అలాంటి దేమీ లేదే?"

"మరి బాస్‌గారితో కుంకుమార్చ నైందా?"

"ఛ ఛ! అవన్నిటినీ మించిన కష్టం మొచ్చిందిరా, అబ్బాయ్!" కుర్చీకి చేరగిల బడ్డాను.

రంగడి కేమీ అర్థమవలే నా ధోరణి. వాడి ముఖంలో కోటి ప్రశ్నలు, లక్షన్నర సందేహాలు.

వాడి ముఖం చూడలేక–"నా శ్రీమతి కథ వ్రాసి పంపిందిరా. దాన్ని తప్పులు దిద్ది వారపత్రికకి పంపాలి. ఇంతకంటే పనిష్మెంట్ ఏదైనా ఉందట్రా?" అన్నాను.

రంగడికి పట్టలేక నవ్వు వచ్చింది. పొట్ట పట్టుకుని నవ్వుతూనే అన్నాడు: "కథ వ్రాస్తే ఏడవాలట్రా, ఇడియట్ విరా నువ్వు! నా భార్యా ఉంది, చూడు. జాబు వ్రాయటానికి పెద్దబాలశిక్ష తెరిచి పెట్టుకుంటుంది."

"అది కాదురా, నాన్నా! ఆ కథ దిద్దటానికి కూర్చుంటే అయినట్టే. ఓ మాదిరిగా చెప్పాలంటే, నేనే వేరే వ్రాసి పంపటం నయం. మా ఆవిడకి నాకు తెలియని అచ్చులు, హల్లులు ఎన్నో తెలుసు. అవన్నీ ఎలా దిద్దాలి భగవంతుడా?"

"అది దౌర్భాగ్యుడా, చదివావట్రా?"

"లేదు కాని, వ్రాయద్దే అని మొత్తుకున్నాను. పతిభక్తి అతిశయించి పద్దస్తే ని చేసేసింది. పోనీయ్, పెమ్యుత్రం తో రావా?" ఓనాతిదీనంగా అభ్యర్థించాను.

"ఓ అలాగే. . . ఏదీ ఆవిడ రచ నాపాలి."

"అందుగ్గదా రమ్మంటావే ... చేద్దాం ఇద్దరం ఒకరి కొకరం ... మంచిదిలే నా ఒంటరా, అభ్యాసమూ – రెండూ."

రంగ నవ్వేసి, "ఓకే. . ." అంటూ ... పోయాడు.

* * *

ఆఫీసు వదిలారు. ఇంటికి చేరా. తీరా మిద్దరం. నోరు ఎండిపోతే ఉండదని నీళ్ళకూజా దగ్గరలో పెట్టుకుని, పెరాబుడ్డీ, సిగరెట్లు అన్నీ చేరువలో ఉంచుకుని, చెరో కుర్చీ వేసుకుని బల్లమీద పరుచుకున్నాం నా శ్రీమతి రచించిన ప్రబంధమాలికను.

మొదటి ఓ ఆరు పేజీలు రంగడి కిచ్చి, మిగతవి నేను తీసుకున్నాను.

మొదటి పేజీ చూడటంతోటే చివా లున లేచాడు రంగ. ఏమిటా అని చూస్తును గదా—నా శ్రీమతి నాకు వ్రాసిన ప్రేమపత్రం. గబుక్కున తీసుకుని రంగని కూర్చోమని చెప్పి, చదవ టం ప్రారంభించాను.

"ప్రియమైన నాథారికి. . .


పంతం పట్టి పంది నయ్యాను. కథ వ్రాయటం ఇంత కష్టమని నా ఊహ కందలేదు. మీ రెంత చెప్పినా వినకుండా మిమ్మల్ని నొప్పించాను. క్షమ నర్థిస్తున్నాను. కథావస్తువులుటోకొడున్నా, భావా లనేకంగా ఉండినా వాటిని పైకి వ్యక్తం చెయ్యడం, అందులోనూ వ్రాత రూపంగా ఎంత కష్టం! స్వీయాను భవంతో తెలుసుకున్నాను. ఇక కథ వ్రాయను, వ్రాయను. మీరు హోటల్లో భోజనం చేస్తున్నారని, చిక్కిపోతారని మా అమ్మ రోజూ మథన పడుతూంది. మీ అంతటమీరుఇంతఅన్నంఉడకేసుకుని,రసం కాచుకుంటే ఆరోగ్యం అని మా అమ్మ అభిప్రాయం. అందువల్ల ఆమె సలహాల ప్రకారం అన్నం, చారు, పప్పు, పచ్చళ్ళు, నేపుళ్ళు చేయటం వివరంగా, సులభంగా అర్థమయ్యేట్టు వ్రాశాను. దాని ప్రకారం మీరు స్వయంపాకం ప్రారంభిస్తారని, మీ శ్రీమతి కోరిక తీరుస్తారని విశ్వ సిస్తూ, మీ ఆరోగ్యాన్ని పదిలంగా కాపాడుకోవాలనికోరుతూ విరమిస్తున్నాను.

మరొకటేమిటంటే, ఈ వంట లనుగు రించిన ఈ కాగితాలను భద్రంగా ఉంచి, మీకు తీరికనిపించినప్పుడు నీటుగా మరొక కాపీ చేసి నాకు పంపితే నేను పత్రికకు పంపే ఉద్దేశ్యంతో ఉన్నాను.

తమ రాకకై ఎదురుచూస్తూ ...

తమ చరణదాసి. . .

—శ్రీమతి." ★



# రాజారెడ్డి దంపతుల నృత్య ప్రదర్శనలు

శాస్త్రబద్ధమైన కూచిపూడి నృత్యాన్ని దేశంలోను, విదేశాలలోను ఒక దీక్షతో ప్రచారం చేస్తున్న కొలది మందిలో రాజారెడ్డి దంపతులు ప్రముఖులు. రాజా, రాధ తమ నృత్య ప్రదర్శనలలో సంప్రదాయసిద్ధమైన నృత్యాన్నే ప్రదర్శిస్తూ, అమోఘంగా అనుసరిస్తున్న శాస్త్ర పద్ధతులలో కూచిపూడి నృత్య ప్రచారాన్ని కొనసాగించడం అభినందనీయం.

గణపతి ప్రార్థనతో ప్రారంభించి జతిస్వరం, ఇంతనోయమ్మా, రామ పట్టాభిషేకం, తరంగం, గోపాలశబ్దం, దశావతారాలు, ఉషాపరిణయంతో కూచిపూడి నృత్యం ముగుస్తుంది.

'ఇంతనోయమ్మ' కీర్తన ఈమధ్య ఎక్కువగా పాడడం జరగడంలేదు. కాని, దీనిని పాడి నృత్యంతో ప్రదర్శించిన తీరు బాగుంది.

మీరా శేషాద్రి గాత్రం చక్కగా ఉంది, కాని, గురువుగారు పాడిన వరస అంత రక్తి కట్టలేదు.

పళ్ళెంమీద నిలిచి నృత్యంచేయడం కూచిపూడి వారి ప్రత్యేకత. ఆ సమయంలో కాలు జారితే రక్తి చెడిపోతుంది.

మొత్తంమీద రాజారెడ్డి దంపతుల దక్షత అభినందనీయం.

ఈ 'కార్యక్రమం మద్రాసులో కృష్ణ గాన సభలో ఇటీవల జరిగింది.

—ఎల్లోరా